మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 7.1.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 213 ‖ వెల (Price) రూ.6.50

అష్టమి

మంగళవారం, సూర్యోదయం: 6-48, సూర్యాస్తమయం: 5-57. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి సాయంత్రం 4-27 వరకు. నక్షత్రం: రేవతి సాయంత్రం 5-50 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 3-09 నుంచి సాయంత్రం 4-32 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-02 నుంచి ఉదయం 9-46 వరకు, పునర్ దుర్ముహూర్తం: ఉదయం 11-05 నుంచి ఉదయం 11-56 వరకు. అమృతకాలం: పగలు 3-33 నుంచి సాయంత్రం 5-04 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline





అమెరికాలోనే హెచ్1బీ రెన్యువల్

పైలట్ ప్రాజెక్ట్ సక్సెస్.. ఈ ఏడాదే అమలు

› 7



8 మంది జవాన్లు మృతి

ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ దారుణం

భద్రతా బలగాల వాహనం పేల్చివేత

కూంబింగ్ చేసి వస్తుండగా ఘటన

› 7

# కేసీఆర్ జమానా.. డబుల్ ఖజానా

## ఏడేండ్లలో తెలంగాణ ఆర్థికం రెట్టింపు

## ప్రపంచంలోనే వేగంగా ఆర్థికాభివృద్ధి చెందిన ప్రాంతంగా తెలంగాణ రికార్డు

## పారిశ్రామిక వృద్ధి, మౌలిక వసతుల కల్పన విద్య, శాంతి భద్రతలు.. అన్నింటా భేష్

## ఆర్థికవేత్త సౌరభ్ ముఖర్జియా ప్రశంసలు



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, కేసీఆర్ ప్రభుత్వ పరిపాలనపై కాంగ్రెస్ పార్టీ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న విమర్శలు పూర్తిగా సత్యదూరమని రోజుకోసారి బయటపడుతున్నది. 'ఉమ్మడి రాష్ట్రంలోనే బాగున్నామని, తెలంగాణ వచ్చిన తర్వాత ఎక్కువ నష్టపోయిన'మంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసత్యాలని తేటతెల్లమైంది. పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ వందేండ్ల అభివృద్ధిని సాధించిందని మరోమారు రుజువైంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఆర్థికాభివృద్ధి సాధించిన ప్రాంతంగా తెలంగాణ నిలిచిందని ప్రముఖ ఆర్థిక నిపుణులు, మార్సిలస్ వ్యవస్థాపకుడు, సీఐవో సౌరభ్ ముఖర్జియా తేల్చిచెప్పారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ సాధించిన ఆర్థికాభివృద్ధిని వేనోళ్ల కొనియాడారు.


(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జనవరి 6: కేసీఆర్ పాలనలో తెలంగాణలో జరిగిన సమ్మిళిత అభివృద్ధిని కనుమరుగు చేసేందుకు కాంగ్రెస్ నాయకులు చేసిన గోబెల్ ప్రచారం అబద్ధమని మరోసారి తేలిపోయింది. 'పదేండ్లలో వందేండ్ల విధ్వంసం' అంటూ కాంగ్రెస్ సర్కారు చేసిన దుష్ప్రచారం ఉత్తదేనని నిరూపితమైంది. తెలంగాణ ఆర్థికాన్ని కేసీఆర్ ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిందని రేవంత్ సర్కారు చేస్తున్న ప్రచారం పచ్చి అబద్ధమని మరోసారి రూఢీ అయ్యింది. కేసీఆర్ హయాంలో తెలంగాణలో జరిగిన › 5వ పేజీలో



### అన్నింట్లోనూ నంబర్ 1

గడిచిన ఏడేండ్లలో తెలంగాణ ఆర్థికరంగం రెట్టింపు అయ్యింది. ప్రపంచంలో అత్యంత వేగంగా ఆర్థికాభివృద్ధి సాధించిన ప్రాంతంగా తెలంగాణ నిలిచింది. ఆర్థికాభివృద్ధిరేటులో ప్రపంచంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉన్నది. పారిశ్రామికాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, విద్య, శాంతి-భద్రతలు తదితర అంశాల్లో రాష్ట్రం ఎంతో పురోగతి సాధించింది. -సౌరభ్ ముఖర్జియా




# లాయర్‌తో వస్తే భయమెందుకు?

## నా క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వులో ఉంది

## అయినా చట్టంపై గౌరవంతోనే విచారణకు వచ్చాను

## రేవంత్‌రెడ్డి పన్నాగమంతా డైవర్షన్ పాలిటిక్స్ కోసమే

### చట్టాలంటే అపారమైన నమ్మకం, గౌరవం ఉంది

'నాకు భారత రాజ్యాంగం, చట్టాలంటే అపారమైన నమ్మకం, గౌరవం ఉంది. ఆ ప్రకారమే ఓ బాధ్యతగల పౌరుడిగా నేను ఏసీబీ విచారణకు వచ్చాను. వాస్తవానికి ఫార్ములా ఈ-కార్ రేసుపై హైకోర్టులో కొన్ని గంటలపాటు వాదనలు జరిగాయి. తీర్పు కూడా రిజర్వ్‌లో ఉంది. అంశం కోర్టు పరిధిలో ఉంది కాబట్టి.. రాలేనని నేను చెప్పొచ్చు. అలా చేయకుండా చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా 10 గంటలకు ఏసీబీ విచారణకు వచ్చాను'

గ్రీన్ కో అనే కంపెనీ దేశంలోని అన్ని పార్టీలకు ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చింది. పార్లమెంట్ ఆమోదించిన ఎలక్టోరల్ బాండ్లు ఇవ్వడం అవినీతి అని ఎలా అంటారు? గ్రీన్ కో కంపెనీ ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చింది 2022లో అయితే.. ఫార్ములా - ఈ రేసు జరిగింది 2023లో. బీఆర్ఎస్‌కు ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చిన అదే కంపెనీ.. కాంగ్రెస్,బీజేపీకి కూడా ఇచ్చింది.

ఇప్పుడేమో ఏసీబీ కేసు.. ఇంతకుముందు అల్లు అర్జున్ కేసు.. అంతకుముందు ఫోన్ ట్యాపింగ్ కేసు.. అప్పుడేమో కాళేశ్వరం కేసు. ఇలా డైవర్షన్‌లో బతకడం తప్ప.. ఆయన చేసిన గొప్ప పని ఏమైనా ఉందా?. నిత్యం ఏదో ఒక డ్రామా పెట్టి, ప్రజలను డైవర్షన్ చేస్తుండు' - కేటీఆర్



బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి న్యాయవాదులతో కలిసి విచారణకు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావును అడ్డుకుంటున్న పోలీసులు

### ఇది రాజ్యాంగం నాకు కల్పించిన హక్కు

- ప్రభుత్వంపై నమ్మకం లేకనే న్యాయవాదితో వచ్చాను
- చెప్పనిది చెప్పినట్టు చూపటం సర్కారుకు అలవాటు
- లగచర్ల కేసులో నరేందర్‌రెడ్డిని అలాగే అరెస్టు చేశారు

### ఎలక్టోరల్ బాండ్లపై బహిరంగ చర్చకు సిద్ధమా?

- బాండ్‌లు ఇచ్చింది 2022లో.. రేస్ జరిగింది 2023లో
- ఏసీబీ ఆఫీసు వద్ద మీడియాతో మాజీమంత్రి కేటీఆర్

హైదరాబాద్, జనవరి 6 (నమస్తే తెలంగాణ): తనకు ప్రభుత్వ తీరుపై నమ్మకం సన్నగిల్లిందని, అందుకే న్యాయవాదితో ఏసీబీ విచారణకు వచ్చానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు చెప్పారు. ఏసీబీ ఇచ్చిన నోటీసుల మేరకు కేటీఆర్ సోమవారం విచారణకు హాజరయ్యారు. అయితే ఏసీబీ అధికారులు కేటీఆర్‌తోపాటు ఆయన లాయర్‌ను లోపలికి అనుమతించలేదు. విచారణకు ఒక్కరే హాజరు కావాలని ఆదేశించారు. న్యాయవాదితోనే విచారణకు వస్తానని కేటీఆర్ తేల్చి చెప్పారు. ఏసీబీ సిబ్బంది లోపలికి అనుమతించకపోవడంతో.. ఆయన రోడ్డుపైనే మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగంపై తనకున్న నమ్మకంతోనే ఏసీబీ విచారణకు వచ్చానని చెప్పారు. గతంలో లగచర్ల కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అరెస్టు చేసినప్పుడు ఆయన అనని మాటలను అన్నట్టు తప్పుడు › 2వ పేజీలో

### ఏసీబీ ఆఫీసు వద్ద హైడ్రామా

విచారణకు వచ్చిన కేటీఆర్‌ను అడ్డుకున్న ఏసీబీ.. లాయర్‌తో వస్తే అనుమతించబోమని స్పష్టీకరణ

లిఖితపూర్వకంగా స్టేట్‌మెంట్ ఇచ్చి వెళ్లిపోయిన కేటీఆర్.. 9న హాజరుకావాలంటూ మరో నోటీసు

హైకోర్టు తీర్పు వచ్చే వరకూ రాలేను: ఈడీకి సమాధానం పంపిన కేటీఆర్ › 2

### న్యాయవాదితో వెళ్లడం ప్రాథమిక హక్కు



దురుద్దేశంతోనే ఏసీబీ అనుమతి నిరాకరణ › 2

న్యాయవాది సోమ భరత్

### డైవర్షన్ పాలిటిక్స్



**కేటీఆర్‌ను బద్నాం చేసే కుయుక్తి**

రైతుల దృష్టి మళ్లింపునకే నోటీస్

ఏడాదిలోనే విఫలమైన ఏకైక సీఎం

సమైక్య పాలన గుర్తు చేస్తున్న కాంగ్రెస్

మండలిలో విపక్షనేత మధుసూదనాచారి



**రైతులకు భయపడే కేటీఆర్‌కు నోటీసులు**

ఫార్ములా- ఈ రేస్ కేసులో విషయం లేదు

వ్యూహం ఫలించక రేవంత్ బొక్కబోర్లా

మీడియాతో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



**పాలన చేతగాక కక్ష సాధింపు**

గొంతు నొక్కేందుకే తప్పుడు కేసులు

ఈ-రేస్‌పై బహిరంగ విచారణకు సిద్ధం

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



**కేసుల పేరిట డైవర్షన్ డ్రామాలు**

42% బీసీ కోటా ఎగ్గొట్టే ఎత్తుగడ

శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం



**తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం**

నిత్యం నిలదీస్తున్నందుకే కేసు

వేముల ప్రశాంత్‌రెడ్డి



**కేటీఆర్‌ను జైలుకు పంపే కుట్ర**

సీఎం రేవంత్‌రెడ్డిది రాజకీయ కక్ష

ప్రజాగ్రహాన్ని దృష్టిమళ్లించే యత్నం

ఆయన రివెంజ్‌రెడ్డి: మహమూద్ అలీ › 2



### హెచ్ఎంపీవీ కలకలం

దేశంలో ఆరు పాజిటివ్ కేసులు నమోదు

బెంగళూరులో 2, చెన్నైలో 2, అహ్మదాబాద్ 1, కోల్‌కతాలో 1 పాజిటివ్ కేసులు నమోదు › 7

బాధితులంతా నెలల వయసు శిశువులే

దవాఖానల్లో ఐదుగురు, ఒకరు డిశ్చార్జ్

### ఆందోళన వద్దు

కరోనా వంటి తీవ్రమైన వ్యాధి కాదు

సర్వసన్నద్ధంగా ఉన్నాం: హెల్త్ డైరెక్టర్

› 5


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹ 68 | Ex Farm Live Bird kg 114 | Dressed with Skin kg 197 |
| | Retail Live Bird kg 136 | Skin Less kg 224 |

Conditions Apply

Issued in the interest of consumers




వనపర్తి జిల్లా పెద్దగూడెం వద్ద సోమవారం కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ పత్రాలను దహనం చేస్తున్న రైతులు, బీఆర్ఎస్ నాయకులు

# భరోసా మోసం.. భగ్గుమన్న రైతాంగం

## రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్.. హామీలన్నీ బేషరతుగా అమలు చేయాల్సిందే

- రాష్ట్రవ్యాప్తంగా రైతుల నిరసన, ఆందోళనలు
- పలుచోట్ల రోడ్లపై బైటాయింపు, ధర్నాలు
- సీఎం దిష్టిబొమ్మల దహనం, రాస్తారోకోలు
- వరంగల్‌లో హామీ పత్రాల సమాధి › 10
- భద్రాద్రిలో దున్నపోతుకు వినతిపత్రం
- ఎక్కడికక్కడ నిర్బంధం, అక్రమ అరెస్టులు

కాంగ్రెస్ సర్కారుపై కర్షకులు కన్నెర్రజేశారు. రైతు భరోసా కోతలపై భగ్గుమన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు అన్నదాతలకు పెట్టుబడి సాయం కింద రూ.15 వేలు ఇస్తామంటూ నమ్మబలికి ఓట్లు కొల్లగొట్టిన కాంగ్రెస్.. ఇప్పుడు రూ.12 వేలు మాత్రమే ఇస్తామంటూ మాటతప్పడంపై రైతులు ఆగ్రహంతో రగిలిపోయారు. మాట తప్పిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. రైతు డిక్లరేషన్ పేరిట వరంగల్ వేదికగా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ పెద్ద బహిరంగ సభ ఏర్పాటుచేసి రైతు భరోసా కింద ఏడాదికి రూ.15వేలు ఇస్తామని ప్రకటించింది. ప్రస్తుతం భరోసాలో కోతపెట్టి ఏడాదికి రూ.12వేలే ఇస్తామని ప్రకటించడంపై అదే వరంగల్ జిల్లా భగ్గుమన్నది. రైతుభరోసాలో కోతను నిరసిస్తూ బీఆర్ఎస్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగగా, అత్యధికంగా వరంగల్‌లోనే అన్నదాతలు ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువైందని రైతు నేతలు విమర్శించారు.



ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి ఫోర్త్‌సిటీని కలుపుతూ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు కోసం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి శివారులో పోలీసు బందోబస్తు మధ్య మార్కింగ్ చేస్తున్న రెవెన్యూ అధికారులు

# రుణమాఫీ కాలేదని హైకోర్టుకు

## 2 లక్షలు మాఫీ చేస్తామని ప్రభుత్వం మోసం చేసింది.. బండోన్‌పల్లి రైతుల పిటిషన్

వెల్దండ, జనవరి 6 : 'మాకు రుణమాఫీ కాలేదు.. అన్ని అర్హతలున్నా వర్తింపజేయలేదు.. రూ.2 లక్షల వరకు వ్యవసాయ లోన్లను మాఫీ చేస్తామని ఆర్భాట ప్రకటనలతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసంచేసింది.. ఎందుకు కాలేదని అధికారులను అడిగితే.. మేమేమి చేయాలి.. ప్రభుత్వం ఇస్తే వద్దంటామా..? మా చేతిలో ఏమీ లేదు'.. అని జారుకుంటున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం బండోన్‌పల్లికి చెందిన వావిళ్ల అల్వాల్ యాదవ్‌తోపాటు 15 మంది రైతులు › 5వ పేజీలో

# ఒక్క రైతు.. పది మంది పోలీసులు

› 5

నిర్బంధంలో గ్రీన్‌ఫీల్డ్ సర్వే